కుంచె కొసల నుండి

కొండపల్లి శేషగిరి రావు

కలువకొలను లచ్చి

మదిలో రస స్ఫూర్తి ఇనుమడించిన వేళ, ప్రపంచంలో తనకున్న శక్తియుక్తులన్నిటినీ కూడదీసుకుని ఏకాగ్రచిత్తంతో కళాకారుల మనస్సు కళా సృష్టి చేస్తుంది. కొన్ని వందల భావాలు ఒకే చిత్రంతో చెప్పడానికి తన కుంచెను సర్వ రీతుల్లో ఆనందనర్తనమాడిస్తారు చిత్రకారులు. సరిగ్గా ఆ సంగతులను తెలుసుకుని ఆనందిచేదే రసజ్ఞ హృదయం. కుంచె కొసల నుండి జాలువారే వేలాది భావాలను మీ ముందుకు తీసుకువచ్చే ప్రయత్నమే ఈ శీర్షిక. ప్రతి నెలా శ్రీ శేషగిరి రావు గారి చిత్రాలకు వెనుక కథ ఇందులో మీకోసం.....

ఆ వైకుంఠపురానికి అవతల మందారవనం.

అందులో...ఒరోజు ఆ ఆదిదంపతులు, స్థితి సంపద కారకులిరువురు, ఈ లోకాన్ని గూర్చి, కుమారుని సృష్టి మర్మాలను గూర్చి చర్చించుకుంటున్న సమయంలో మానవలోకం - అందులోను పల్లెసీమల ముచ్చట వచ్చింది. చూసి వద్దామా గుమ్మడీ అన్నాడు ఆ సుందరుడు. ఆహా! మీరు వద్దు. ముందునే వెడతా. తదుపరి మీరు రండి అంది సముద్ర రాజ తనయ!

సరే పయనం ఆరంభమయింది. ఒక్కతే వస్తే మరి రాచమర్యాదయేముంది చెప్పండి.

చెలికత్తెలు - చంపకాలయ్యారు. అమరులు - అరవిందాలయ్యారు. సంపదలు -

సంపెంగలయ్యాయి. మరి ఆది లక్ష్మికి ఆలోచన కలిగింది. అందరూ సుమమార్గాలనే ఎంచుకొంటే, తనకేం దారి అనుకొంది!

అనుకొంటూ ఆలోచిస్తుండగా అల్లంత దూరంలో ఓ కొలనూ, ఆ కొలనులో సద్దులేని జలరాసులు కనబడేసరికి-తన తల్లి గుర్తుకొచ్చింది.తల్లి ఒడిలో సేదతీరుదామనుకొనేసరికి, మదిలో ప్రశ్నకు జవాబు దొరికింది. తాను కూడ ఒక సుమమైతే తన నాధుని ప్రవర్తన చూడాలనుకొంది. ఆత్మభవుని ఆనందంగా తలుచుకొంది

అంతే...

ఆ కొలనులో కలువై నిలిచింది.

ఆ విష్ణువు తన తన్మయ దృష్టిలో చూసి, భ్రమరమై ఆమెతోనే ఉండిపోయాడు.

పరమేశ్వరుని సృష్టి - సర్వం జగదమృతం.

సర్వభూతహితం - లోకకల్యాణం.

ఆమె సౌందర్యలహరి - అతడు సూత్రధారి.

రచయిత : శ్రీ కె. ఎస్. ఎస్. శాస్త్రి

Kaluvakolanu Lachi

ఇంతవరకు పాఠకుల తీర్పు: మీమాట ఒక్క మాటలో....

Copyright © 2008 SiliconAndhra. All Rights Reserved.
సర్వ హక్కులూ సిలికానాంధ్ర సంస్థకు మరియు ఆయా రచయితలకు మాత్రమే.